ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2015 (ఆగష్టు 1-7) : భారతదేశం

# "ఉద్యోగినులైన తల్లులు, తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించుటకు సహకరించడం"




bpni
putting child nutrition at the forefront of social change

IBFAN
defending breastfeeding

WORLD BREASTFEEDING WEEK 1-7 AUGUST

**పిల్లలు** పౌష్టికంగా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదిగి జీవించడానికి తల్లిపాలు చాలా ముఖ్యమైనది. ప్రస్తుతం, ఎక్కువ మంది మహిళలు ఇంటి పనులతో పాటు జీవనోపాధి కోసం వ్యవస్థీకృతమైన మరియు వ్యవస్థీకృతం కాని (Formal / Informal) సంస్థలలో ఉద్యోగము చేయుచున్నారు. ఈ ఉద్యోగినులైన తల్లులు తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించడంలో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. అందుచేత వీరు తల్లిపాలు కొనసాగించడానికి దోహదపడే ఒక వ్యవస్థ అవసరమున్నది. ఆ వ్యవస్థ వలన ఉద్యోగినులయిన తల్లులు గౌరవప్రదంగా ఉద్యోగం చేసుకుంటూ, పని చేసే చోట అనుకూల పరిస్థితులతో, లింగ వివక్షత లేకుండా తమ పిల్లలకు సజావుగా తల్లిపాలు కొనసాగించ గలుగుతారు.

భారత రాజ్యాంగంలోని 42వ ఆర్టికల్ ప్రకారం "ఉద్యోగినులకు, తాము పనిచేయు చోట, తల్లికి కావలసిన అన్ని వసతులు" ప్రభుత్వమే మానవీయ కోణంతో కల్పించవలసి ఉన్నది. ఈ క్రమంలో రాజ్యాంగ బద్ధంగా ఉద్యోగినులకు సహకరించే 2 చట్టాలు తీసుకురాబడ్డాయి. 1) మాతృ దోహద చట్టం 1961, 2) జాతీయ ఉద్యోగ భీమా చట్టం 1948. దీనికి తోడు 6వ వేతన కమీషన్ సూచనల మేరకు మరికొన్ని వెసులుబాటు చర్యలు కూడా చేయబడినది. మరియు జాతీయ ఆహార భద్రత చట్టం-2013లోని 6వ సెక్షన్ ప్రకారం మహిళలందరికి మాతృ దోహదకంగా రూ. 6,000 నగదు బదిలీ సౌకర్యం కూడా కల్పించబడినది. ఈ సౌకర్యము వ్యవస్థీకృతం కాని సంస్థలలో పనిచేసే మహిళలకు కూడా వర్తిస్తుంది.

**"ఉద్యోగినులైన తల్లులు, తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించుటకు సహకరించడం" (మాతృ దోహదకాలు ఉపకరించేలా చూడడం) ఈ సం॥పు తల్లిపాల వారోత్సవాల సందేశం.**

ఈ సం॥ సందేశం 1993 సం॥ తల్లిపాల వారోత్సవాల సందేశమైన "ఉద్యోగినులైన మహిళలు పనిచేసే సంస్థలలో మాతృ దోహద పరిస్థితులు తీసుకురావడం" పోలి ఉన్నది. ఆ సందేశం ప్రకారం వ్యవస్థీకృతమైన మరియు వ్యవస్థీకృతం కాని సంస్థలలో పనిచేసే మహిళలకు తమ పనులు చేసుకుంటూ తల్లిపాలు కొనసాగిస్తూ, పిల్లలను పెంచు కోవడానికి అన్నిరకాల ప్రోత్సహాక సహకారాలు కల్పించాలని చెప్పబడ్డది.




## ఈ సం॥పు తల్లిపాల వారోత్సవ లక్ష్యాలు.

1. ప్రభుత్వ పరంగా అమలులో ఉన్న వివిధ మాతృ దోహద వసతులు, సంబంధిత చట్టాలపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ వాటి ఆచరణదిశగా చైతన్య పరచడం.
2. ఉద్యోగినులు, తమ ఉద్యోగం చేసుకుంటూ పిల్లలకు యథేచ్ఛగా తల్లిపాలు కొనసాగించడానికి పలువిధాల సహకారానికి ప్రయత్నించడం.
3. వ్యవస్థీకృతమైన మరియు వ్యవస్థీకృతం కాని సంస్థల యాజమాన్యాలు తమ ఉద్యోగినులైన తల్లులకు అన్ని రకముల మాతృ దోహద వసతులు కల్పించేలా చేయడం.


Photo: WABA WBW Action Folder 2015

### ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి మాతృదోహద చర్యలు

1952 జూన్ 4వ తేదిన అంతర్జాతీయ కార్మిక సంస్థ జరిపిన సర్వసభ్య సమావేశంలో మాతృదోహద చర్యల గురించి కొన్ని నిర్ణయాలు చేయబడ్డాయి. ఉద్యోగినులకు 12 వారాల ప్రసూతి సెలవు, పనివేళల్లో 1½ గంటల తల్లిపాల విరామాల సమయం కల్పించాలని నిర్ణయించడమైనది. 2000 సం॥లో జరిగిన మాతృ రక్షణా సదస్సు (మెటర్నిటీ ప్రొటెక్షన్ కన్వెన్షన్) 183 ప్రకారం 12 వారాల సెలవును 14 వారాలకు, అటుపిమ్మట 18 వారాలకు పెంచడమైనది. మరియు పని వేళల్లో తల్లిపాల విరామ సమయము ఉద్యోగినియైన తల్లి హక్కుగా పరిగణించడమైనది. ప్రసవానంతర శెలవు తరువాత పనివేళల్లో వినియోగించు కొంటున్న తల్లిపాల విరామాల కారణంగా యాజమాన్యం, ఉద్యోగం నుంచి తొలగించడం లాంటిది చేయకూడదనికూడా నిర్ణయించబడినది. అంతేకాకుండా ఈ ప్రసవానంతర శెలవు కాలము, తల్లిపాల విరామాల సంఖ్యలు ఆయా దేశాల నిర్ణయానికి వదిలి వేయడమైనది.

1979వ సం॥పు మానవ హక్కుల పరిరక్షణలో భాగమైన లింగ వివక్షతలేని మహిళా హక్కుల సదస్సు (CEDAW) లోకూడా పైన వివరించిన మాతృ దోహదాలను సమర్ధించడం జరిగింది. 1989లో జరిగిన చిన్నపిల్లల హక్కుల సదస్సులో, పౌష్టికాహారం పిల్లల హక్కుగా నిర్ణయిస్తూ, మహిళలకు ప్రసవము ముందు ప్రసవం తరువాత పొంద వలసిన శ్రద్ధ మరియు పలు మాతృ దోహదాలపైన కూడా సానుకూల నిర్ణయాలు చేయబడినవి.

1990, 2005లో నిర్ణయించబడిన ఇన్నోసెంటి విధాన ప్రకటనలలో (Innocenti Declarations) తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించి, సహకరించి, రక్షించుటకు 4 లక్ష్యాలను వివరించారు. అందులోని 4వ లక్ష్యం ప్రకారం ఆయాదేశాలు, ఉద్యోగినులు తమ పిల్లలకి తల్లిపాలు కొనసాగించుటకు సహకరించేలా మాతృదోహద చట్టంను రూపొందించ వలసిన అవసరం ఉందని తెలుపబడినది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ 2002లో నిర్దేశించిన 2 సం॥ల లోపు పిల్లల పోషకాహార విధానాలలో కూడా ఉద్యోగినులు తమ ఉద్యోగంతోపాటు కుటుంబ బాధ్యత మరియు పిల్లల సంరక్షణ నిర్వర్తించడానికి చట్టపరమైన మాతృ దోహద చర్యలు అవసరమని చెప్పబడినది.

# ఉద్యోగం చేసుకుంటూ
# తమ పిల్లలకు తల్లిపాలు కొనసాగించడం.

**తల్లిపాలప్రాముఖ్యత.**

బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ప్రారంభించడం వలన 22% నవజాత శిశు మరణాలు నివారించవచ్చును. మొదటి ఆరు నెలల వయస్సు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇప్పించడం వలన పిల్లల మరణాలకు ముఖ్య కారకాలైన నీళ్ళ విరేచనాలు, శ్వాస కోశ జబ్బుల నుండి రక్షణ కలుగును. 2 సం॥ వయస్సు వరకు తల్లిపాలు కొనసాగించడం వలన పిల్లలలో కుపోషణ, వయస్సుకు మీరిన బరువు, ఊబకాయం నివారించ వచ్చును. వీటితోపాటు తల్లిపాలతో పెరిగిన పిల్లలలో మేధోసంపత్తి, చదువులో చురుకుగా ఉండడం, జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవడం మరియు దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షణకూడా కలుగుతున్న విషయం వివిధ అధ్యయనాలు తెలియపరుస్తున్నవి.

**ఉద్యోగినులు పనిచేసే చోట తల్లికి దోహదపడే సౌకర్యాలు కల్పించడం.**

ఉద్యోగిని అయిన ప్రతి మహిళ గృహిణిగా మరియు ఉద్యోగినిగా జంట పనులు నిర్వర్తిస్తున్నది. ఈ రెండు పనులు ఇబ్బంధి లేకుండా కొనసాగిచండం సులభమేమి కాదు. ఇంటి బయట ఉద్యోగంతో పాటు, శ్రమతో కూడిన పలు ఇంటి పనులు చేస్తున్నారు. తల్లులైన ఉద్యోగినులు, తమ పిల్లలకు మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు, అటు పిమ్మట 2 సం॥ వయస్సు వరకు తల్లిపాలు కొనసాగించడానికి 6 నెలలు ప్రసూతి శెలవుతో పాటు మరెంతో సహకారం అవసరంమున్నది. ప్రసూతి శెలవు అనంతరం ఉద్యోగంలో చేరిన తరువాత, ఆయా సంస్థల సహాయ సహకారాలు కూడా చాలా అవసరం.

ఉద్యోగినులు వ్యవస్థీకృతంకాని పొలం పనులు, వీధి పనులు, భవన నిర్మాణ పనులు, మార్కెట్ పనులు మొదలుకొని వ్యవస్థీకృతమైన కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, కర్మాగారాలు లాంటి పలుచోట్ల పనిచేయు చున్నారు. ఉద్యోగినులు, ఉద్యోగంచేసుకుంటూ తమ పిల్లలకు తల్లిపాలుచక్కగా కొనసాగించడానికి ఆయా సంస్థల యాజమాన్యం మూడు అంశాలపై శ్రద్ధ వహించ వలసి ఉన్నది.

**1. సమయం 2. అనుకూలస్థలం. 3. సహకారము.**

**సమయం** (అ) పూర్తి వేతనంతో కూడిన 6 నెలల ప్రసూతి శెలవు. (ఆ) పనివేళల్లో 1-2 తల్లిపాల విరామాలు. (ఇ) పని గంటలు తగ్గించడం / పని భారం తగ్గించే చర్యలు (ఈ) తమ పనిని సహ ఉద్యోగులతో పంచుకోవడం (ఉ) తమతోపాటు తీసుకు వచ్చిన బిడ్డకు తల్లి పాలు త్రాగించడానికి /

**సమయం**

పూర్తి వేతనంతో కూడిన 6 నెలల ప్రసూతి శెలవు. పని వేళల్లో 1-2 తల్లిపాల విరామాలు. అనుకూలమైన పని వేళలు / ప్రణాళిక

**అనుకూల స్థలము**

పనిచేసే చోట తమతోపాటు బిడ్డను ఉంచుకోవడానికి వసతి

బిడ్డకు తల్లి పాలు త్రాగించడానికి / తల్లిపాలు పితికి సేకరించడానికి అనుకూల స్థలం

**సహకారం :**

జాతీయ మాతృ దోహద చట్టాలపై అవగాహన యాజమాన్యము/ సహోద్యోగుల సుహృద్భావ సహకారం. లింగవివక్షతలేని ఉద్యోగ భద్రత కార్మిక సంఘాల నుంచి సహకారం

**మాతృ దోహదక పనిచేయు స్థలం**

తల్లిపాలు పితికి సేకరించడానికి సమయ వెసులుబాటు

2. అనుకూలస్థలము (అ) ఇంటి నుండి బిడ్డను తమతో తెచ్చుకొని, పనిచేసే చోట ఉంచుకోవడానికి వసతి కల్పిచండం. (ఆ) బిడ్డకు తల్లి పాలు త్రాగించడానికి / తల్లిపాలు పితికి సేకరించడానికి అనుకూలమైన స్థలం ఏర్పాటు చేయుట. (ఇ) పనిచేసే స్థలంలో తల్లి-పిల్లలకు అనువైన ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం.

3. సహకారం : కుటుంబ సభ్యులు, సమాజము, యాజమాన్యము, సహ ఉద్యోగులు, పై అధికారులు ఇలా అందరి సుహృద్భావ సహకారం.

దీనితోపాటు ప్రభుత్వ పరంగా ఉద్యోగినులకు ఉన్న ప్రోత్సహాక సహకార చర్యలు మరియు హక్కులపై మహిళలు కూడా అవగాహన కలిగి ఉండాలి.

పైన వివరించిన మూడు అంశాలు ఉద్యోగినికి తన ఉద్యోగంతో పాటు తన బిడ్డకు చక్కగా తల్లిపాలు కొనసాగించడానికి ఎంతగానో ఉపయోగ పడతాయి.

మన దేశములోని వివిధ అధ్యయనాల ప్రకారం ఉద్యోగంతో పాటు తల్లిపాలు కొనసాగించడానికి ఆరు నెలల ప్రసూతి శెలవుతోపాటు మహిళలకు అన్ని విధాలుగా, అందరి నుండి సహాయ సహకారాలు చాలా అవసరం అని తెలుస్తోంది.

ఇలాగే ప్రపంచంలోని పలుదేశాలు ఉదాహరణకు లెబనాన్, కాలిఫోర్నియా, టర్కీ, బ్రెజిల్, అమెరికా దేశాలలో జరిగిన అధ్యయనాలు కూడ ప్రసూతి శెలవు, యాజమాన్యం/సహోద్యోగులు/కుటుంబ సభ్యులు/సమాజం నుండి సహకారం, పనిగంటలలో వెసులుబాటు, తల్లిపాల విరామాలు, తల్లిపాలు పితికి సేకరించే సౌకర్యం, తమతోపాటు పిల్లలను ఉంచుకోవడానికి వసతి మొదలగునవి చాలా ముఖ్యమని తెలియ పరుస్తున్నవి.

ప్రసవానంతరం ఇలాంటి వెసులుబాటు చర్యలు లేకుండా ప్రసవించిన వెంటనే ఉద్యోగంలో చేరినట్లయితే తల్లికి శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉన్నదని తెలియవచ్చినది.

## ఉద్యోగినులయిన తల్లులకు మన దేశంలో అందుతున్న సహకార పరిస్థితి.

మనదేశంలో 1961వ సం॥ నుంచి మాతృదోహద చట్టం అమలులో ఉన్నది.

ఈ చట్టం ప్రకారం యావత్ భారతదేశంలోని ఉద్యోగిని అయిన ప్రతి మహిళకు 1. పూర్తి వేతనంతో కూడిన 12 వారాలప్రసవానంతర శెలవు. 2. బిడ్డకు 15 నెలలవయస్సువచ్చే వరకు పిల్లలకు పాలివ్వడానికి పనివేళల్లో 2 సార్లు తల్లి పాలవిరామాలు కల్పించడమైనది. ఈ సౌకర్యం వ్యవస్థీకృత సంస్థలలో పనిచేయుచున్న కొద్దిమంది ఉద్యోగినులకు మాత్రమే వర్తిస్తున్నది. వ్యవస్థీకృతం కాని సంస్థలలో పనిచేసే చాలా మంది మహిళలకు ఇది వర్తించుటలేదు. వర్తించుచున్నచోటకూడా పూర్తి స్థాయిలో అమలు కావడంలేదు. ప్రైవేటు సంస్థలు / వ్యవస్థీకృతం కాని సంస్థలయాజమాన్యం చట్ట ప్రకారం మహిళా ఉద్యోగినులకు ఉన్న వెసులుబాట్లు, కనీస సౌకర్యాలకల్పన మరియు సామాజిక భద్రతపై దృష్టి పెట్టకుండా వారితో పనిచేయించుకోవడం జరుగుచున్నది. కొన్ని సంస్థలలో తమ ఉద్యోగినులతో ప్రసవ సమయం వరకు ఉద్యోగం చేయించుకోవడం మరియు ప్రసవానంతరం వీలైనంత త్వరగా పనికి రమ్మని వొత్తిడి చేయడంలాంటివి జరుగుచున్నప్పటికీ వీటిపై ఈ చట్టంలో ప్రస్తావనలేదు. దీనివలన చాలా మంది మహిళలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ చట్టము కేవలం ప్రభుత్వ సంస్థలలోనే కాస్త అమలవుతున్నది. ప్రైవేటు సంస్థలవారు చాలావరకు దీనిని పెడచెవిన పెడుతున్నారు.

మరియు చట్ట ప్రకారం అందుతున్న 12 వారాలప్రసవానంతర శెలవు, తల్లిపాలవిరామాలు, పిల్లలకు మొదటి 6 నెలలకాలం కేవలం తల్లిపాలు ఇవ్వడానికి ఏమాత్రం సరిపోదు.

దీనిని గమనించి 2008వ సంవత్సరంలో భారత ప్రభుత్వం 6వ వేతన కమీషన్ సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగినులకు వేతనంతో కూడిన 6 నెలల ప్రసవానంతర శెలవు. పిల్లల సంరక్షణ కొరకు 2 సం॥లకాలం వేతనంతో కూడిన శెలవు కల్పించినది. ఈ రీతిలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్,



Photo: Satnam Kaur, WABA Secretariat with son, Tirathjit Singh

కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ఉద్యోగినులకు ప్రసవానంతర సెలవును 120 నుంచి 180 రోజలకు పెంచడం జరిగినది.

పిల్లలకు 2 సం॥ వరకు తల్లిపాలు కొనసాగించడానికి తోడ్పడే పథకాలు / ప్రణాళికలపై ప్రపంచ వ్యాప్తంగా 2008, 2012, 2015 సం॥లలో జరుపబడిన అధ్యయనాలప్రకారం మన దేశంలో గత చాలా సంవత్సరాలుగా పరిస్థితిలో ఎటువంటి మార్పులేదు. అమలులో ఉన్న చర్యలు ఏమాత్రం సరిపోవుటలేదు. వ్యవస్థీకృతంకాని సంస్థలలో పనిచేయుచున్న 90% మహిళలకు ఏవిధమైన మాతృ దోహదాలు అందడం లేదు. అమలులో ఉన్న మాతృదోహద చట్టం 1961 కూడా పూర్తి స్థాయిలో అమలుకావడం లేదు. ఈ చట్టంలో 12 వారాలప్రసవానంతర శెలవు మినహా, పనిచేసే చోట తమతోపాటు పిల్లలను ఉంచుకోవడానికి కావలసిన వసతి కల్పించుటపై ఎటువంటి ప్రస్తావనలేదు. పై పెచ్చు ఈ చట్టం అమలుపై సరియైన పర్యవేక్షణలేకపోవడం వలన, చట్టంలో పొందుపరచిన వసతులను అందరు ఉద్యోగినులు పొందలేక పోతున్నారు.

ఈ మధ్యకాలంలో భారత ప్రభుత్వం తల్లీపిల్లల ఆరోగ్యం / పోషణ / రక్షణ దృష్టిలో ఉంచుకొని జాతీయ ఆహార భద్రతా చట్టం (2013), సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ICDS) పునర్నిర్మాణం చేపట్టడం జరిగినది. ఇవి చేపట్టి 2-3 సం॥లైనప్పటికీ సరియైన మార్గదర్శకాలు లేని కారణంగా ఇంకా పూర్తి స్థాయిలో అమలు కాలేదు.

గత 2 దశాబ్ధాలుగా మన దేశంలో తల్లపాలు ప్రారంభించి కొనసాగించేవారిసంఖ్య అంతంత మాత్రంగానే ఉన్నది. డి.ఎల్.హెచ్.ఎస్.-3 సర్వే ప్రకారం 40.5% తల్లులు మాత్రమే బిడ్డపుట్టిన మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభిస్తున్నారు. 46.8% తల్లులు మాత్రమే మొదటి ఆరు నెలల కాలం తల్లిపాలు మాత్రమే ఇస్తున్నారు. దీనికి కారణాలు ఎన్నైనప్పటికీ కుటుంబ సభ్యులు, యాజమాన్యము, ఆసుపత్రుల నుంచి తల్లులకు తగినంత సహకారం లేకపోవడం మరియు పాలపొడరు, శిశు ఆహార పరిశ్రమలవారి విపరీత వాణిజ్య ప్రకటనల ప్రభావం ముఖ్య కారణాలుగా చెప్పకోవచ్చును.

## ఉద్యోగినులయిన తల్లులకు, మన దేశంలో అందుతున్న సహకార పరిస్థితి.

ఉద్యోగినులైన తల్లులు తల్లిపాలు కొనసాగించడానికి తోడ్పడే మాతృదోహద పథకాలు/ప్రణాళికల అమలుపై ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అధ్యయనాల ప్రకారం

**2015వ సం॥లో భారత దేశానికి 10కి 3.5 పాయింట్లు వచ్చినవి.**

అనగా ఇది 2008లో మనం సాధించిన 10కి 5 పాయింట్లకన్నా తక్కువ






Photo: Dr. Harsh Wardhan

# మనం ఏమి చేయాలి.

1. ప్రభుత్వ పరంగా అమలులో ఉన్న మాతృ దోహదాలపరిస్థితిని అంచనా వేయడం.
2. జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద ఉద్యోగినులకు అందుతున్న మాతృదోహద నగదు బదిలీ అమలు పరిస్థితిని తెలుసుకోవడం. అమలుకాని యెడల సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం.
3. 1961 మాతృదోహద చట్టం అమలుకు అధికారులతో సమాలోచనలు చేయడం.
4. వ్యవస్థీకృతం కాని సంస్థలలో పనిచేసే మహిళలకు మాతృ దోహదాలు వర్తించేలా స్థానిక పార్లమెంటు సభ్యులు, అధికారులతో చర్చించడం.
5. 6 నెలల ప్రసవానంతర శెలవుపై అవగాహనా ర్యాలీలు చేయడం.
6. 6 నెలలప్రసవానంతర శెలవు, పనివేళల్లో తల్లిపాల విరామాలు, పనిచేసే చోట పాలు పితికి సేకరించడానికి వసతి మొదలగు వాటి కొరకు ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, జిల్లా మేజిస్ట్రేట్‌లకు విన్నవించడం.
7. 2015 తల్లిపాలవారోత్సవ సందేశం గురించి ప్రసార మాధ్యమాలద్వారా ప్రచారం చేయడం.
8. ప్రైవేటు సంస్థలలో మాతృదోహద చట్టం అమలుపై అంచనా వేయడం.
9. "తల్లీపిల్లల అనుకూల పరిస్థితులు / వసతులు" ఉద్యోగినులకు కల్పించమని యాజమాన్యంపై వొత్తిడి తీసుకురావడం.

**Report your activities during the WBW 2015 to BPNI to become eligible for the World Breastfeeding Week Awards and for wider dissemination of your work. You may upload it or send it to us via mail at *bpni@bpni.org***

## What is BPNI

BPNI is a registered, independent, non-profit, national organisation that works towards protecting, promoting and supporting breastfeeding and appropriate complementary feeding of infants and young children. BPNI works through advocacy, social mobilization, information sharing, education, research, training and monitoring the company compliance with the IMS Act. BPNI is the Regional Focal Point for South Asia for the World Alliance for Breastfeeding Action (WABA) and Regional Coordinating Office for International Baby Food Action Network (IBFAN) Asia.

## BPNI's Ethical Policy

BPNI follows clear ethical and funding policies that do not lead to any conflicts of interest. BPNI does not accept funds or sponsorship of any kind from the companies producing infant milk substitutes, feeding bottles, related equipment, or infant foods (cereal foods) or from those who have been ever found to violate the IMS Act or the International Code of Marketing of Breastmilk Substitutes.

**BPNI's 2015 WBW Action Folder Telugu Version**

## Resource:

BPNI's 2015 WBW Action Folder English Version

తెలుగు అనువాదానికి సహకరించిన ఐ.వై.సి.ఎఫ్. కౌన్సిలర్ శ్రీమతి లీలావతిసురేష్, . మరియు బాలాజీ ఆఫ్‌సెట్ శ్రీరాం సుదర్శన బాబు గార్లకు మా ప్రత్యేక కృతజ్ఞతలు.

Prepared by :
**Dr. K. Kesavulu,**
Central Co-ordination Committee Member - BPNI
Civil Surgeon Paediatrician,
Medical Superintendent,
Govt. District Hospital
Andhra Pradesh Vaidya Vidhana Parishad,
HINDUPUR - 515 201. A.P.
e-mail: doctorkesavulu@rediffmail.com

bpni
putting child nutrition at the forefront of social change
IBFAN
defending breastfeeding
WABA

**Breastfeeding Promotion Network of India (BPNI)**

Asia Regional Coordinating Office for IBFAN
South Asia Regional Focal Point for WABA

*Address: BP-33, Pitampura, Delhi 110 034. Tel: +91-11-27343608, 42683059.*
*Tel/Fax: +91-11-27343606. Email: bpni@bpni.org. Website: www.bpni.org*